www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శనివారం | 22 | ఫిబ్రవరి | 2025
పేజీలు 8

## శ్రీచైతన్యలో విద్యార్థిని ఆత్మహత్య



**ప్రజాపక్షం/ఖమ్మం :** ఒత్తిడి మరో విద్యార్థిని ప్రాణాలు తీసింది. ఖమ్మంలోని శ్రీచైతన్య కళాశాల ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద ఉన్న బ్రాంచ్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న దేగల యోగా నందిని (16) శుక్రవారం ఉదయం హాస్టల్‌లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఇది గమనించిన సిబ్బంది తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. యోగానందినిది అల్లూరి సీతారామరాజు జిల్లా భద్రాచలం సమీపంలోని ఏటపాక గ్రామం. విద్యార్థి ఆత్మహత్యను నిరసిస్తూ విద్యార్థి సంఘాలు ఆందోళనను నిర్వహించాయి. ఖమ్మంలో సైతం హాస్టల్‌లో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు పెరుగుతున్నాయి. ఆత్మహత్య జరిగిన ప్రతిసారి తల్లిదండ్రులను

మిగతా 2లో..

## ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు తోడ్పాటునందించాలి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్దిదారులకు ప్రతి దశలో తోడ్పాటు నందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ నిర్మాణ పథకం (నిర్మాణం)పై ఖమ్మం, పాలేరు, మధిర నియోజక వర్గాల మండల, గ్రామ పంచాయతీ స్థాయి అధికారులతో పాటు మండల ప్రత్యేకాధికారులకు అందించిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజతో కలిసి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.

**-అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తే కఠిన చర్యలు**
**-ప్రతి మండలంలో ఇసుక డంప్ ఏర్పాటుకు చర్యలు**
**-శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రజల జీవన విధానంలో అద్భుతమైన మార్పు తీసుకు రావచ్చునని ఈ అవకాశాన్ని సద్వినియోగం

మిగతా 2లో..

## వ్యవసాయరంగాన్ని సంక్షోభంలోకి నెడుతున్నారు..



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** పాలకులు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నేడుతున్నారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలంలోని ఆరెకోడు గ్రామంలో ఏఐకేఎస్ (తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం) మూడవ మహాసభను

మిగతా 2లో..

**-సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం**
**-ఆరెకోడులో అట్టహాసంగా ఎఐకెఎస్ మండల మూడో మహాసభ**
**-21 మందితో నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**

## ఉదయ్‌కుమార్ ఆశయసాధనకు పునరంకితంకండి

**-19వ వర్ధంతి సభలో సిపిఐ నేత బాగం**
**-నివాళులర్పించిన మాజీ మంత్రి అజయ్‌కుమార్, పువ్వాడ నాగేశ్వరరావు, సురేష్ తదితరులు**





6 లో


## రైతులతో అదనపు కలెక్టర్ మాటామంతి



**ప్రజాపక్షం/పెనుబల్లి:** మండల పరిధిలోని ఎడ్ల బంజర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ రైతులతో ముచ్చటించారు. అదనపు కలెక్టర్ రైతులను మీ గ్రామంలో వ్యవసాయ రంగంలో ఏ ఏ పంటలు సాగు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరి సాగుకు సంబంధించి పెట్టుబడులు, విత్తనాల లభ్యం, పంట చేతి కొచ్చిన తరువాత కొనుగోలు కేంద్రాల వద్ద జరిగే అమ్మకాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా

మిగతా 2లో..

## టిజి ఆయిల్ ఫెడ్ డిఒ బాలకృష్ణ సస్పెన్షన్



Telangana Co-operative Oilseeds Growers' Federation Ltd.
తెలంగాణ నూనెగింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్
9th FLOOR, PARISRAMA BHAVAN, BASHEER BAGH, HYDERABAD-500 004
Phone: 040-23235501/02, Email: info@tgoilfed.in
www.tgoilfed.in
TGOILFED

Prgs.No.HRD/HRD/PF/180/2016/609/3844. Date:20.02.2025.

PROCEEDING OF MANAGING DIRECTOR
Present : Smt. Shaik Yasmeen Basha, I.A.S.,

Sub:-TGOILFED – Sri A.Balakrishna, Manager (Tech) / Divisional Officer FAC – Destruction of 80,301 seedlings not taken prior approval & not followed the prescribed procedure for destruction – Fact finding Enquiry Committee Report – Suspension Orders – Reg.
Ref:-i) Show Cause Notice No.HRD/PF/180/2016/609, Dated 08.01.2025.
ii) Pr.No.Estt./(2)150/2025 of DoH, dated 05.02.2025.
iii) Lr.No.Estt./(2)150/2025 by Enquiry Committee Report dated 15.02.2025.
iv) Note Orders of the Managing Director dated 19.02.2025.

The report submitted by the enquiry committee reference 3rd cited, it is evident that, you have not taken prior approval and not followed the prescribed procedure for destruction of 80,301 seedlings of Themba variety at Regallapadu Oil palm Nursery, Sathupally Mandal, Khammam District.

As your continuation in service is detrimental to the interest of Federation, therefore you are placed under suspension with immediate effect pending detailed enquiry.

During the suspension period, you are eligible for a subsistence allowance equivalent to 50% of pay and allowances as per the conduct regulations of the Federation.

Managing Director

To
Sri A.Balakrishna,
Manager (Tech) / Divisional Officer FAC,
Ashwaraopet.

Copy to : General Manager, for information
Manager (Fin) / (HRD), for information.



పామాయిల్ అవినీతి ఎవరి ఖాతాలో...?

తెలియదంటున్న కాంట్రాక్టర్.. ఫోన్ ఎత్తని మేనేజర్..
ఆయిల్ ఫెడ్ అధికారుల నిర్వాకంతో నష్టపోతున్న రైతులు..
వ్యవసాయ శాఖ మంత్రి విజన్‌ను నీరుగారుస్తున్న అధికారులు...



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** తెలంగాణ ఆయిల్ ఫెడ్ అశ్వారావుపేట డివిజనల్ అధికారి బాలకృష్ణను సస్పెండ్ చేస్తూ టిజి ఆయిల్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాషా (ఐఏఎస్) గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మండల పరిధిలోని రేగళ్లపాడు గ్రామంలో టీజీ ఆయిల్ పేడ్ ఆధ్వర్యంలో నడుస్తున్న నర్సరీలో జరిగిన అవకతవకలు, అక్రమాలపై ప్రజాపక్షం పత్రిక వరుస కథనాలు అందించిన సంగతి పాఠకులకు విధితమే. పత్రికలలో వచ్చిన వరుస కథనాల నేపథ్యంలో ఆయిల్ ఫెడ్ ఎండి యాస్మిన్ భాష ఆదేశాలతో రంగంలోకి దిగిన విచారణ కమిటీ నర్సరీలో అక్రమాలపై విచారణ జరిపి నివేదికను అందజేశారు. నివేదిక ఆధారంగా నర్సరీలో సుమారు 80,301 తెంబా

**-ప్రజాపక్షం వరుస కథనాలతో కదిలిన డొంక**
**-ఖల్లింగ్ చేసిన వారి సస్పెండ్ సరే, తెచ్చిన వారి మాట ఏంటి..?**

రకం మొక్కల నాశనంలో ముందస్తు అనుమతి తీసుకోకపోవటం, నిర్దేశించిన విధానాన్ని పాటించకపోవటం తదితర కారణాలతో అప్పటి డివిజనల్ అధికారి బాలకృష్ణను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మిగిలిన 2,19,699 మొక్కల సంగతేమిటి.. తెచ్చిన వారిపై చర్యలు లేనట్లేనా...? నర్సరీలో ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకున్న టీజీ ఆయిల్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్,

మిగతా 2లో..

# వ్యవసాయరంగాన్ని సంక్షోభంలోకి నెడుతున్నారు..

(మొదటిపేజీ తరువాయి)

అటహాసంగా నిర్వహించారు. తొలుత అక్కడి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏఐకేఎస్ జెండాను రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏలూరు భాస్కర్, మామిడి సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో భాగం మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం ఏర్పడి ప్రధానిగా మోడీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రైతుల గోస వర్ణనాతీతంగా మారిందన్నారు. మూడోసారి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి అదే ఒరవడిని కొనసాగిస్తూ కార్పొరేట్ శక్తులకు అంబానీ, అధానీలకు దేశ సంపదను దోచిపెడుతున్నారని దుయ్యబట్టారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించాలని స్వామినాథం చేసిన సిఫారసులను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు రైతు సంక్షేమ పథకాలు ఎటువంటి కొర్రీలు లేకుండా అమలు జరిగాయన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల అమల్లో అనేక నిబంధనలు పెట్టి ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. రైతుల హక్కులు, ప్రాజెక్టులు, సిపిఐ అనుబంధ సంఘమైన ఏఐకేఎస్ పోరాట ఫలితంగానే వచ్చాయన్నారు. అనంతరం 21 మందితో రైతు సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మామిడి సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, ఉప్పుగుండ్ల ప్రభాకర్, జంగాల ఉపేందర్, కార్యదర్శిగా ఏలూరి భాస్కర్, సహాయ కార్యదర్శిగా బానోతు సీతారాం, వెన్నం భాస్కర్ ,శీలంశెట్టి ధనమూర్తి , వర్కింగ్ ప్రెసిడెంట్ గా పాసంగుల చంద్రరావు ఎన్నికయ్యారు. అలాగే ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు, సాగునీరు ప్రాజెక్టులు నిర్మాణం, రుణమాఫీ, రైతు భరోసా, రైతు కూలీలకు 12000 ఇందిరమ్మ భరోసాను అమలు చేయాలని తీర్మానాలను ప్రవేశపెట్టారు. ఈ



కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిడకంటి వెంకటరెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు బానోతు రాంకోటి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎడ్లపల్లి శంకరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పగిళ్ల వీరభద్రం, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మాజీ ఎంపీపీ సైదులు మాజీ ఎంపీటీసీ బానోతు రామ్మూర్తి, ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, ఏఐవైఎఫ్ నాయకులు మామిడాల కిరణ్, పొన్నగంటి అఖిల్ , ఇతర శాఖల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు తోడ్పాటునందించాలి

(మొదటిపేజీ తరువాయి)

చేసుకుని అర్హులకు ఇండ్లు అందేలా చూడాలన్నారు. అలాగే ఇండ్ల నిర్మాణంపై ప్రతి ఒక్కరికీ సంపూర్ణ అవగాహన ఉండాలన్నారు. గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా మరో సారి వెరిఫై చేయడం జరుగుతుందన్నారు. అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు చేరవద్దని, తప్పులు ఏమైనా జరిగితే ముందుగానే చెప్పాలని ప్రతి దరఖాస్తును ఎవరు వెరిఫై చేస్తున్నారు వివరాలు పక్కగా రికార్డులలో ఉంటాయని అనర్హులను అర్హులుగా చూపి ఇండ్లు మంజూరైనట్లు తేలితే కఠినంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జనవరి 26న ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో లాంఛనంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించామన్నారు. సొంత జాగా ఉండి ఇండ్లు లేని వారు జాగా, ఇల్లు రెండు లేనివారు, ఆర్‌సిసి రూఫ్‌తో ఉన్న వారి వివరాలతో ఎల్1, ఎల్2, ఎల్3 లుగా మూడు జాబితాలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. విడతల వారీగా ప్రతి ఒక్కరికీ ఇల్లు నిర్మించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. అత్యంత పేదలకు ఇండ్లు లేని సొంత స్థలం ఉన్న వారికి మొదటి విడతలో ఇల్లు అందించడం జరుగుతుందన్నారు. భూమి పూజ నుంచి గృహప్రవేశం వరకు ఇంటి నిర్మాణంలో ప్రతి అడుగులో లబ్దిదారులకు మనం తోడ్పాటునందజేయాలన్నారు. లబ్దిదారులతో ఇంటరాక్ట్ అవుతూ ప్రతి దశ నిర్మాణంలో సామాగ్రి ధరలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. ఇంటి నిర్మాణం ఐదు లక్షలు దాటితే పూర్తి చేయడం లబ్దిదారులకు కష్టమవుతుందని తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూడా అవగాహన కల్పించాలన్నారు. ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రతి మండల కేంద్రానికి తీసుకువచ్చే బాధ్యత జిల్లా యంత్రాంగం తీసుకుంటుందని మండల కేంద్రం నుంచి లబ్దిదారులకు అందేలా అధికారులు చూడాలన్నారు. మండల కేంద్రంలో పెట్టే ఇసుక డంప్ దుర్వినియోగం కాకుండా చూసుకోవాలన్నారు. సిమెంటు కూడా ఇందిరమ్మ లబ్దిదారులకు తక్కువ ధరకు సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మండలాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండ్ చేయాలని రెండు వారాల్లో ఇంటి బేస్‌మెంట్ పూర్తయ్యేలా చూడాలని బేస్‌మెంట్ పూర్తయితే లక్ష రూపాయలు విడుదల అవుతాయన్నారు. ప్రతి మండల కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని అది ఎలా కడుతున్నారో పంచాయతీ కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పేదవాని ఇంటి కల సాకారం చేసే అవకాశం మనకు వచ్చిందని దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో డిఆర్‌డివో సన్యాసయ్య, జెడ్పిసిఈవో దీక్షారైనా, డిపివో ఆశాలత, హౌజింగ్ పిడి శ్రీనివాసరావు, పిఆర్ఈఈ వెంకటరెడ్డి, మండల ప్రత్యేకాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తగ్గేదేలే అంటున్న జయంతి బ్రదర్స్

**-కల్లూరు, పెనుబల్లి, తల్లాడ మండలాల నుండి యథేచ్ఛగా అక్రమ రేషన్ బియ్యం తరలింపు**

**-వార్తలు ఎన్ని వచ్చినా ఏం కాదంటూ బుకాయింపు తెల్లవారేసరికి సరిహద్దులు దాటిస్తున్న బ్రదర్స్**

**ప్రజపక్షం/సత్తుపల్లి:** అక్రమ రేషన్ బియ్యం తరలింపులో ఎవరు అడ్డొచ్చిన తగ్గేదేలే అంటున్నారు జయంతి బ్రదర్స్. విచ్చలవిడిగా కల్లూరు, పెనుబల్లి, తల్లాడ మండలాల నుండి భారీగా రేషన్ బియ్యాన్ని దారి మళ్ళిస్తున్నట్లు ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. వరుస కథనాలు ఎన్ని వచ్చినా, తమను ఎవరూ ఏమీ చేయలేరని, అక్రమ వ్యాపారంలో తాము కొన్ని ఏళ్లుగా కొనసాగుతున్నామని తమను, తమ వ్యాపారాన్ని ఆపిన వారు ఇంతవరకు ఎక్కడ తమకు తారసపడలేదని చెబుతున్నట్లు తెలుస్తుంది. చీకటి పడగానే ఆంధ్ర నుంచి ఒక్కొక్క వాహనం తెలంగాణలోకి చొరబడి తెల్లవారేసరికి వారి పనిని గుట్టు చప్పుడు కాకుండా పూర్తి చేసి సరిహద్దులు దాటి ఆంధ్రాలోకి ప్రవేశిస్తున్నట్లు సమాచారం. మూడు మండలాలలోని కొందరు రేషన్ డీలర్లు , జయంతి బ్రదర్స్ కు పూర్తి సహాయ సహకారాలు అందించి భారీగానే సొమ్మును కూడా పెడుతున్నట్లు కూడా గుస,గుసలు వినిపిస్తున్నాయి. గత రెండు రోజుల క్రితం ఓ మండలంలో జరిగిన రేషన్ డీలర్ల సమావేశంలో పౌరసరఫరాల శాఖ గన్ని బ్యాగులు మార్చకుండా బియ్యాన్ని పక్క దారి పట్టిస్తున్న డీలర్ల తీరుపై ఆ శాఖ డి టి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. పేద ప్రజలకు అందాల్సిన బియ్యాన్ని అధిక ధరలకు విక్రయించుకొని ప్రభుత్వం ఇస్తున్న కమిషన్ల కంటే కాసులకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారని, పద్ధతి మార్చుకోవాలని డిటి సూచించినట్లు తెలిసింది. అక్రమ వ్యాపారంలో రాటు తేలిన జయంతి బ్రదర్స్ పై వరుస కథనాలు వస్తున్న నేపథ్యంలో సివిల్ సప్లై, జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు దృష్టి పెట్టి అక్రమ వ్యాపారాన్ని కట్టడి చేయాలని ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు. కల్లూరు, పెనుబల్లి, తల్లాడ మండలాలలో నిఘా పటిష్టం చేయటం వలన జయంతి బ్రదర్స్ వాహనాలు ఆగిపోయే అవకాశం ఉందని, తెలంగాణ బోర్డర్ ఏరియాలలో వాహనాలు చొరబడకుండా రవాణా శాఖ అధికారులు సైతం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# శ్రీచైతన్యలో విద్యార్థిని ఆత్మహత్య

(మొదటిపేజీ తరువాయి)

కూర్చోబెట్టడం నయానో భయానో బెదిరించి ఎంతో కొంతకు పరిహారం పేరుతో సెటిల్‌మెంట్ చేసుకోవడం అలవాటుగా మారింది. తల్లిదండ్రులు సైతం ఇక చనిపోయిన బిడ్డ తిరిగొస్తుందా అన్న భావనలో ఉండడం యాజమాన్యాలకు కలిసి వస్తుంది. అధికారులు సైతం ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు స్పందించకపోవడం గమనార్హం.

# రైతులతో అదనపు కలెక్టర్ మాటామంతి

(మొదటిపేజీ తరువాయి)

విత్తనాలు ఎక్కడ కొనుగోలు చేస్తున్నారో.. అది ప్రభుత్వం అనుమతించిన కంపెనీ విత్తనాలు, అనుమతి పొందిన షాప్‌ల నుండి కొనుగోలు చేస్తున్నారా అని రైతులను అడిగారు. అక్కడే ఉన్న ఓ బాలుడిని ఏం చదువుతున్నావ్... పరీక్షలు ఎప్పుడు.. అని ఆ బాలుడిని ప్రశ్నించారు.ఆ బాలుడు మాకప్పుడే పరీక్షలు లేవ్.. అని అదనపు కలెక్టర్‌కు తెలపడంతో ఆమె కాసేపు నవ్వి ఆ బాలుడి సమాధానం పట్ల నివ్వెరపోయారు.

# టిజి ఆయిల్ ఫెడ్ డిఓ బాలకృష్ణ సస్పెన్షన్

(మొదటిపేజీ తరువాయి)

కోస్టారికానుంచి మూడు లక్షల మొక్కలను దిగుమతి చేసుకున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. 80 వేల మొక్కలను శాఖ పరమైన అనుమతులు లేకుండా ధ్వంసం చేసిన వారిపై సస్పెండ్ ఉత్తర్వులు జారీచేసిన ఉన్నతాధికారులు మిగిలిన మొక్కలను అందుకున్న రైతులకు కూడా న్యాయం చేయాలని, కిందిస్థాయి ఉద్యోగులు ఉన్నాయి కాకుండా పై స్థాయిలో చక్రం తిప్పుతున్న వారిపై కూడా కఠిన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని ఆయిల్ ఫామ్ రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. వరుస కథనాలు అందించి రైతులకు వెన్నుదన్నుగా నిలిచిన ప్రజాపక్షం పత్రికను ఆయిల్ ఫామ్ రైతులు అభినందిస్తున్నారు.

# కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలో శ్రీరామలింగేశ్వరస్వామి వారి దేవస్థానం వద్ద మహాశివరాత్రి జాతర కార్యక్రమాన్ని అట్టహాసంగా జరగాలని సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, కాంగ్రేస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, నూతి సత్యనారాయణ, దొడ్డా పుల్లయ్య, వడ్డే నారాయణ, సూరంపల్లి రామారావు, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రేస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, నూతి బాబు, మల్లు రామకృష్ణ, పెద్దప్రోలు లక్ష్మయ్య, ధరావత్ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సీతారామ లింక్ కెనాల్ సర్వే

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సీతారామ ప్రాజెక్ట్ లింక్ కెనాల్స్ సర్వేను శుక్రవారం మండల పరిధిలోని సిద్ధారం, సదాశివునిపేట గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేకి వచ్చిన ప్రైవేట్ కంపెనీ వారిపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందు గోదావరి నీళ్లు తీసుకువచ్చి, అనంతరం కాలువల తవ్వుకోవాలన్నారు. ఇప్పటికే కాలువలు ఉన్న ప్రదేశాల్లో సర్వేలు చేయడం ఏమిటని, కాలువలు ఉండగా మరో కాలువ దేనికి సర్వే వారిని రైతులు ప్రశ్నించారు. సిద్దారంలో బేతుపల్లి వరద కాలువకు ఇచ్చిన తూము, కాలువ ఉన్నాయని, దాని ప్రక్కనే మరొక తూము, కాలువ దేనికన్నారు. ఈ సందర్భంగా సర్వేకు వచ్చిన వారు మాట్లాడుతూ తమకు లింక్ కెనాల్స్ సర్వే చేయాలంటూ ఆదేశాలు వచ్చాయని, తాము పెగ్ మార్కింగ్ చేసి వెళతామని మిగిలిన విషయాలు రెవెన్యూ, సీతారామ ప్రాజెక్ట్ అధికారులు చూసుకుంటారని సూచించారు.



# పొంగులేటికి ఘనస్వాగతం పలికిన పాలకొల్లు

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్సీ, తమిళనాడు, కర్ణాటక సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి శుక్రవారం సత్తుపల్లి నియోజకవర్గ పర్యటనలో భాగంగా మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చేరుకున్నారు. పొంగులేటి కి భాజపా సత్తుపల్లి మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్ పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం కిష్టారంలోని అంబేద్కర్ నగర్, బీసీ కాలనీ వాసులు గత 12 రోజులుగా చేస్తున్న నిరాహార దీక్ష శిబిరం వద్దకు వెళ్ళి వారి సమస్యలు తెలుసుకొని కేంద్రం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని పొంగులేటి హామీ ఇచ్చినట్లు పాలకొల్లు తెలిపారు.



# ఎల్ఆర్ఎస్ ప్రకటన హర్షణీయం



## -శ్రీబాలాజీ ఎస్టేట్స్ ఆధ్వర్యంలో సిఎం, మంత్రి చిత్ర పటాలకు పాలాభిషేకం

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులరేషన్ పథకం) ను ప్రకటించడం హర్షణీయమని ప్రభుత్వ రుణం తీర్చుకోలేని దని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి తెలిపారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని శ్రీబాలాజీ ఎస్టేట్స్ ఆధ్వర్యంలో ఎల్ఆర్ఎస్ ప్రక టించడంపై ధన్యవాదాలు తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వత్సవాయి రవి మాట్లాడుతూ ఎన్ని కల ముందు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ ప్రభు త్వం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అకుంఠిత దీక్షతో కృషి చేశార న్నారు. ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్‌ను ప్రకటించడంతో పాటు 25 శాతం రాయితీని ప్రకటించడం కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శన మని కొనియాడారు. ఎల్ఆర్ఎస్ వల్ల ప్రజలకు, రియల్ ఎస్టేట్ వ్యాపా రులకు, ఏజెంట్లకు వరంగా మారిందన్నారు. ఈ పథకం కోసం గత నాలుగున్నర ఏళ్ల నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎదురు చూస్తున్నా రన్నారు. గత ప్రభుత్వ విధానం వల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారులు అనేక రకాల ఇబ్బందులకు గురయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల్లోనే ఎల్ఆర్ఎస్ సమస్యను పరిష్కరించిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారులు సద్వినియోగం చేసుకుంటారని ఆయన తెలిపారు. సబ్సిడీ గడువు కాలం మార్చి 31 వరకు ఇవ్వడం అభినంద నీయమన్నారు. ప్లాట్లు కొన్న వారికి రిజిస్ట్రేషన్ గడువుకు సమయం పడుతుంది కాబట్టి సబ్సిడీ సమయాన్ని మరో ఆరు నెలలు పొడిగించా లని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి తో పాటు సహకరించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి వర్గ ఉప సంఘానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల మాజీ ఎంపిపి గోసు మధు, ఆఫీస్ ఇంచార్జి పోగుల రవికుమార్, సీని యర్ మార్కెటింగ్ డైరెక్టర్లు షేక్ తాజుద్దీన్, కాసాని శ్రీశైలం, గాలినారా యణ, తోట వెంకటేశ్వర్లు, బాబురావు, జాని, బాషా, వసీం, కళ్యాణ్ చౌదరి, సాయికిరణ్, శ్రీకృష్ణ, ప్రశాంత్, శ్రీనివాసరావు, మల్లికార్జున్, పిఎస్ఆర్, ఏఎస్ఆర్, రవికుమార్, కృష్ణచౌదరి, రజనికాంత్, చంద్రన్న గౌడ్, ఉపేందర్, సుమన్, అలవాల నారాయణ పాల్గొన్నారు.

# శైవ క్షేత్రాలకు ఆర్టిసి ప్రత్యేక బస్సులు



## -ఉమ్మడి ఖమ్మంజిల్లాలో 75 బస్సులు ఏర్పాటు
## - ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎ. సరిరామ్

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కుని భక్తుల సౌకర్యార్థం ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రా లకు సమీప డిపోల నుంచి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వ ర్యంలో ప్రత్యేక బస్సులను నడుపుతు న్నట్లు ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎ. సరిరామ్ శుక్రవారం తెలిపారు. ఈనెల 25, 26, 27 తేదీల్లో మూడు రోజులు భక్తుల రద్దీని బట్టి బస్సు లను నడపనున్నట్లు ఆయన తెలిపారు. గతేడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని తీర్థాల, స్నానాల లక్ష్మీపురం, నీలాద్రి, అన్నపురెడ్డిపల్లి, మోతెగడ్డ, బెండాలపాడు శైవ క్షేత్రాలకు సమీప డిపోల నుండి 75 ప్రత్యేక బస్సులు నడిపేందుకు ప్రణాళికలు చేసినట్లు ఆయన తెలిపారు. ఇట్టి ప్రత్యేక బస్సులు అదనపు ఛార్జీతో నడ పబడతాయని, మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు ఉచిత ప్రయాణ సౌకర్యం అనుమతించబడుతుందని ఆర్ఎం తెలిపారు. ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల శైవ క్షేత్రానికి ఖమ్మం డిపో నుంచి 25 బస్సులు నడపనున్నట్లు ఆయన తెలిపారు. పెద్దలకు రూ. 30లు, పిల్లలకు రూ.20 ఛార్జీ, వైరా లక్ష్మీపురంకు మధిర డిపో నుంచి 10 బస్సులు పెద్దలకు రూ.30, పిల్లలకు రూ. 20, నీలాద్రి ఆలయానికి సత్తుపల్లి డిపో నుంచి 25 బస్సులు నడపనున్నట్లు ఛార్జీ పెద్దలకు రూ. 50, పిల్ల లకు రూ. 30, మోతెగడ్డ ఆలయానికి భద్రాచలం డిపో నుంచి ఐదు బస్సులు నడపనున్నట్లు ఛార్జీ పెద్దలకు రూ. 30, పిల్లలకు రూ. 20, నీలాద్రి, అన్నపురెడ్డి పల్లి, బెండాలపాడు ఆలయాలకు కొత్తగూడెం డిపో నుంచి 10 బస్సులు నడపనున్నట్లు ఆయన తెలిపారు. నీలాద్రి, అన్నపు రెడ్డిపల్లికి ఛార్జీ పెద్దలకు రూ. 90, పిల్లలకు రూ. 50, బెండాలపాడుకు ఛార్జీ పెద్దలకు రూ. 30, పిల్లలకు రూ. 20 ఛార్జీ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ప్రయాణికుల రద్దీని బట్టి అదనపు సర్వీసులను నడి పనున్నట్లు ఆయన తెలిపారు. మరింత సమాచారం కొరకు ఖమ్మం నూతన బస్టాండ్ సెల్ నెం. 9959225958, 9959225979, ఖమ్మం పాత బస్టాండ్ సెల్ నెం. 9959225965, సత్తుపల్లి డిపోకు సంబం ధించి 9959225962, 9959225990, మణుగూరు డిపోకు సంబం ధించి 9959225963, 8985361796, కొత్తగూడెం డిపోకు సంబం ధించి 9959225959, 9959225982, మధిర డిపోకు సంబంధించి 9959225961, 7382925289, భద్రాచలం డిపోకు సంబంధించి 9959225960, 9959225987 నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు. సురక్షిత, సౌకర్యవంతమైన ప్రయాణం కోసం ఆర్టిసి బస్సు లను సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఎం తెలిపారు.

# రూపం ఒక్కటే.. దేహాలు వేరు

## -ట్విన్స్‌కు ప్రత్యేకం వేపకుంట్ల
## -నేడు ప్రపంచ కవలల దినోత్సవం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఒకే రూపం... ఒకే ఆలోచన... ఒకే అత్మత... ఒకే ఆక్రోశం... ప్రేమ, దయ, కోపం అన్ని ఒక్కటే దేహాలు మాత్రం రెండు.... పుట్టక ఒక్కటే. జీవితాలు మాత్రం రెండు. రెండు దేహాలు ఒక్కటే రూపం ఇంతకంటే అపురూపం ఇంకేముంటుంది. కవల పిల్లలు పుడితే ఆ తల్లిదండ్రులు ఎంతో ఆనందంతో మురి సిపోతారు. ప్రపంచంలో మనుషులను పోలిన మనుషులు ఏడుగురు ఉంటారని చెబుతుం టారు. కానీ ఏడుగురినీ ఇంత వరకు ఎవరు చూసి ఉండరు. కానీ దేహాలు వేరైనా ఒకే రూపంతో ఉండే ఇద్దర్నీ మాత్రం ఎక్కడో ఒక చోట చూస్తునే ఉంటాం. వారినే కవలలంటాం. మరి కొంత మందికి రూపంతో పాటు శరీరాలు కూడా కలిసి ఉంటాయి. వారిని అవిభక్త కవ లలంటారు. ఇద్దరు అబ్బాయిలు లేదా ఒక పాప, బాబు కవలలుగా జన్మి స్తుంటారు. దేహాలు వేరుగా ఉన్న ఒకే రూపంతో వారు ఉండడం తల్లి దండ్రులు వారిని అదృష్టవంతులుగా భావిస్తుంటారు. వారిని ఎంతో అల్లారు ముద్దుగా అపురూపంగా చూసుకుంటారు. వారికి పెట్టే పేర్లు సైతం ఒకేలా ఉండేలా చూసుకుంటారు. వారు చేసే చిన్ని చిన్ని చిలిపి పనులు, అల్లరి చేష్టలు ఎంతో ముద్దుగా ఉంటాయి. వాటిని చూసు కుంటూ తల్లిదండ్రులు తమ ఆనందాన్ని పిల్లలపై చూపిస్తూ వారిని ఎంతో మురిపెంగా పెంచుకుంటారు. రఘునాథ పాలెం మండలంలోని వేపకుంట్ల గ్రామం ట్విన్స్‌కు ప్రత్యేకం. ఆ గ్రామంలో ఏకంగా తొమ్మిది మంది జంట కవలలు ఉన్నారు. అందులో ఓ మహిళకు రెండు కాన్పుల్లో కవలలే జన్మించారు. కుర్రా టిటో, నాగశ్వేత దంపతు లకు 2017లో కుర్రా సరయు, కుర్రా సూర్య కవ లలు జన్మించారు. వీరి తాత కుర్రా భాస్కర్‌రావు, నాయనమ్మ లీలావతి, గుగ్గిళ్ల సుధాకర్, కోటే శ్వరి దంపతులకు 2002లో కవలలు జన్మిం చారు వారికి రమ్య, లావణ్యలుగా నామకరణం చేశారు. చావగాని శ్రీనివాసరావు, ఉపేంద్ర దంప తులకు 1999 సంవత్సరంలో కవలలు జన్మిం చారు. వారికి రాము, లక్ష్మణ్‌లుగా నామకరణం చేశారు. చింతగుర్తి గ్రామానికి చెందిన రంగా రావు, విజయలక్ష్మి దంపతులకు కవలలు జన్మించారు. వారికి రేవంత్, రేష్మంత్‌లుగా నామకరణం చేశారు. జాలాది సందీప్, మౌనిక దంప తులు 2017 జనవరిలో కవలలు జన్మించారు. ఒక పాప, బాబు జన్మిం చారు. వారికి భావన, భార్గవసాయిలుగా నామకరణం చేశారు. అదేవి ధంగా ఖమ్మం నగరంకు చెందిన పూనాటి మనోజ్, శ్రీహార్య దంపతు లకు ఇద్దరు కవలలు జన్మించారు. వారి పేర్లు అలోక్, అయాన్ లుగా నామకరణం చేశారు.

## ఆక్రమణల నుంచి ప్రభుత్వ భూమి కాపాడండి
### -ఆర్డీవోకు వినతి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూమిని ప్రైవేటు వెంచర్ వారు ఆక్రమించి ఫెన్సింగ్ వేశారని అట్టి భూమిని కాపాడాలని కోరుతూ శుక్రవారం గ్రామానికి చెందిన పావురాల వీరబాబు, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావుకు వినతి పత్రం సమర్పించారు. పోలేపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.141, 142 లో ప్రభుత్వ భూమి లో డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మించారని ఆ ఇండ్ల వెనక భాగంలో కొంత ప్రభుత్వ భూమి ఉందన్నారు. అట్టి భూమిని గ్రామంలోని పేదల ఇండ్ల స్థలాల కోసం కేటాయించాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నామని తెలిపారు. ఈ ప్రభుత్వ స్థలం పక్కన ప్రైవేటు వెంచర్ నిర్మాణం జరుగుతుందని సుమారు ఆరు కుంటల ప్రభుత్వ భూమిని వారు ఆక్రమించుకుని ఫెన్సింగ్ వేశారని వినతి పత్రంలో తెలిపారు. దీనికి సంబంధించి గ్రామస్తులంతా వెళ్లి సదరు వెంచర్ వారిని అడిగినా ఎటువంటి ఫలితం లేదన్నారు. దీనిపై విచారణ జరిపి ప్రభుత్వ భూమిని ఆక్రమణ నుంచి కాపాడి హద్దులు ఏర్పాటు చేయాలని వారు కోరారు.

## శివరాత్రికి 75 ప్రత్యేక బస్సులు

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఈనెల 26న జరిగే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం ఖమ్మం రీజియన్‌లో 75 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ సరిరాం తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం, పెనుబల్లి మండలంలో గల నీలాద్రి ఆలయాన్ని ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ సరిరాం శుక్రవారం సందర్శించారు. అనంతరం సత్తుపల్లి డిపోలో సిబ్బందికి జరుగుతున్న శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఖమ్మం రీజియన్ పరిధిలో శివాలయాలకు 75 బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సత్తుపల్లి నుండి నీలాద్రికి 25 బస్సులు, ఖమ్మం నుండి తీర్థాలకు 25 బస్సులు, వైరా నుండి స్నానాల లక్ష్మీ పురం కు పది బస్సులు, భద్రాచలం నుండి మోతె గడ్డకు ఐదు బస్సులు, కొత్తగూడెం నుండి నీలాద్రి , బెండాలపాడు, అన్నపురెడ్డిపల్లి కు పది బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం ఓ జి ఎన్ పవిత్ర తదితరులు ఉన్నారు.

## సింగరేణి బాధితులకు అండగా ఉంటా..



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సింగరేణి బాధితులకు అండగా ఉంటామని, కిష్టారం కాలనీవాసులు ఎదుర్కొంటు న్న సమస్యలను కేంద్రం దృష్టికి తీసు కువెళ్లి తన వంతు సహకారం అందిస్తా నన్నారు భాజపా నాయకులు పొంగు లేటి సుధాకర్ రెడ్డి. గత 12 రోజు లుగా తమకు పునరావాసం కల్పించాలని కోరుతూ మండల పరిధిలోని కిష్టారంలో గల అంబే ద్కర్ నగర్, బీసీ కాలనీవాసులు దీక్షా శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముగ్గురు మంత్రులున్నా కిష్టారం బాధితుల గోడు పట్టదా అని ప్రశ్నిం చారు. నిబంధనలు తుంగలో తొక్కి సింగరేణి యాజమాన్యం లోపభూయిష్ట అనుమతులతో నాసిరకంగా చేపట్టిన సైలో బంకర్ రెండు సంవత్సరాలకే డ్యామేజ్ జరగటం వెనక భారీగా అవి నీతి జరిగిందని ఆయన మండిపడ్డారు. సైలో బంకర్ నుండి వెలువబడుతున్న దుమ్ము, ధూళితో అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న కిష్టారం అంబేద్కర్ కాలనీవాసుల దీనస్థితిని చూసి వారి సమస్య పరిష్కారానికై కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర పర్యావ రణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్,కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా దృష్టికి తీసుకుని వెళ్లి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తక్షణమే అంబేద్కర్ నగర్ బీసీ కాలనీ వాసులకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతుల నుంచి భూములు సేకరించి వారికి నష్టపరిహారం ఇవ్వని అంశాలు కూడా తమరి దృష్టికి వచ్చా యని, తక్షణమే చర్యలు చేపట్టాలని లేనియెడల వారికి న్యాయం జరిగేంత వరకు వారి సమ స్యను కేంద్ర మంత్రులు దృష్టికి తీసుకొని పోయి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్య క్రమంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ రమేష్, సన్నె ఉదయ్ ప్రతాప్, నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరంరాజు, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, నాయుడు రాఘవరావు, మట్టా ప్రసాద్, పడిగల మధుసూదన్ రావు, సత్తుపల్లి మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బానోతు విజయ్, రాంబాబు, రఘునాథరెడ్డి, నల్లమోతు నాని, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి బావి స్టీరింగ్ మరమ్మతులకు అధికారులు సహకరించాలి



**ప్రజాపక్షం/కామేపల్లి:** మండల పరిధిలోని బర్ల గూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని ప్రజలకు త్రాగునీరు సరఫరా చేయనున్న బావి స్టీరింగ్ మర మ్మతులకు గురైందని మాజీ ఉపసర్పంచ్ బానోతు బాబు నాయక్ అన్నారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇల్లెందు నియోజకవర్గ ఎంఎల్ఏ కోరం కనకయ్య సహకారంతో అధికా రులు మరమ్ములకు గురైన భావి స్టీరింగ్ మరమ్మ తులకు ప్రతిపాదనలు పంపాలని కోరారు. వేస విలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చొరవ తీసుకొని సమస్యను సత్వరమే పరిష్క రించాలని పేర్కొన్నారు. తక్షణమే అధికారులు భావి స్టీరింగ్ మరమ్మతులను చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికై అలుగుబెల్లిని గెలిపించండి



**ప్రజాపక్షం/ ఖమ్మం :** ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికై మరో సారి వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని టిపిటిఎఫ్, టిఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ముత్తయ్య, జిల్లా కార్యదర్శి అనుమోలు కోటేశ్వరరావు ఉపాధ్యాయులను కోరారు. శుక్రవారం ఎర్రుపాలెం మండలంలో క్యాంపైన్ నిర్వహించి ఉపాధ్యాయులను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారంలో అలుగుబెల్లి చేసిన కృషిని వివరించారు. అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలపై శాసనమండలిలో ప్రశ్నించే గొంతుకైన నర్సిరెడ్డిని గెలిపించుకోవటం ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ అధ్యక్షులు భూషణ్‌రాజు, టిఎస్‌యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి నంద్రు వెంకటేశ్వరరావు, నాయకులు నీలం అజయ్‌కుమార్, సూర్యనారాయణ, ఎం.నాగేశ్వరరావు, ఎం.రవికుమార్, సత్యనారాయణ, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** బీజెపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్త మరెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ సూచించారు. మండల కేంద్రంలో శుక్రవారం ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు తో అధికారంలోకి వచ్చి వాటిని విస్మరించిందని అన్నారు. గత బీఆర్ఎస్ విధానాలనే కాంగ్రెస్ అవలింభిస్తుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై గళమెత్తెందుకు బీజేపీ కి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భువనాసి దుర్గారావు, సూరేపల్లి జ్ఞానరత్నం, గెల్లా సాయి, కోండ హర్ష, కళ్యాణం నాగేశ్వరరావు, తోగాటి నాగాచారీ, కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఒకరికి ఒకరు ప్రతి రూపంగా..

### నేడు కవలల దినోత్సవం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలంలోని గోపి ఉపేందర్‌నాగలక్ష్మి దంపతులకు వర్షిణీ హర్షిణీ కవల పిల్లలు ఉన్నారు. వీరి వయుస్సు 11 సంవత్సరాలు వీరు ఒకరికి ఒకరు ప్రతిరూపంగా కనిపిస్తారు. ఒకరిని వదిలి ఇంకోకరు ఉండలేరు. అభిప్రాయాలు, ఇష్టాలు, అభిరుచులు అన్నీ ఒకే తీరుగా ఉంటాయి. ఒకరంటే ఒకరు ఆవాజ్యమైన ప్రేమ కనపరిచే వీరిద్దరు చదువులో కూడ పోటీ పడి చదువుతారు. అలాగే చదివి గురుకుల పాఠశాలలోనే సీటు సాధించారు. ప్రస్తుతం నేలకొండపల్లి గురుకుల బాలికల పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నారు.

## కిడ్నీ బాధితుడికి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామంలో కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నారకట్ల శ్రీనుకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొండపాటి శ్రీనివాసరావు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మిర్యాల ఫ్రాన్సిస్, మంద గోపయ్య, మిరియాల వెంకన్న, కిన్నెర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వకుళామాత స్టేడియం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు

- మార్చి 7న ఘనంగా శిఖర ప్రతిష్టకు సన్నాహాలు
- స్టేడియంలో అంగరంగ వైభవంగా జరగనున్న శ్రీవారి కళ్యాణం
- మహాజాతరకు వేదిక కానున్న జమలాపురం







**ప్రజాపక్షం/ ఖమ్మం :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద ఈ ప్రాంతంలో శతాబ్ధపు అద్భుత నిర్మాణంగా పేరొందుతున్న జమలాపురం శ్రీ కల్యాణ మండపం వకుళామాత స్టేడియం ప్రారంభోత్సవానికి సర్వాం గ సుందరంగా ముస్తాభౌతోంది. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం అంటే ముందుగా విన్పించే పేరు కళ్యాణం జరిగే మిథిలా స్టేడియం అయితే మున్ముందు రోజుల్లో జమలాపురం శ్రీవారి కళ్యాణమంటే వకుళామాత స్టేడియం గుర్తొచ్చేలా నిర్మించాలని, స్వామి వారి కళ్యాణాన్ని మహోత్సవంలా జరపాలని భక్తులు సౌకర్యం గా చూసేందుకు నిర్మాణంలో ఎక్కడా రాజీ పడకుండా భారీ వ్యయంతో తుళ్లూరి కోటేశ్వరరావు, నిర్మలాకుమారి దంపతులు సర్వాంగ సుందరంగా నిర్మించారు. దీనిని అత్యంత భక్తితో శ్రీవారి దేవస్థానానికి త్వరలో బహుకరించనున్నారు. మార్చి 7వ తేదీన అంగరంగవైభవంగా గ్రామస్థులు, భక్తులు సమక్షంలో వకుళామాత స్టేడియం(కల్యాణమండపం) ప్రారంభం కానుంది. ఉదయం 8.37గంటలకు శిఖర ప్రతిష్ట, 11.07గంటలకు కల్యాణ మండపం ప్రారంభోత్సవం, 12గంటలకు శాంతి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధానార్చకులు ఉప్పల శ్రీనివాసశర్మ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం మొత్తం జమలాపురం వైపు చూసేలా భారీ వ్యయంతో వకుళామాత స్టేడియాన్ని నిర్మించిన తుళ్ళూరి కోటేశ్వరరావు, నిర్మలాకుమారి దంపతులను ఆలయ కమిటీ నిర్వాహకులు, పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, గ్రామస్తులు తదితరులు అభినందిస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ప్రతి ఇంటి తలుపు తట్టి ప్రతి గడపను పలకరించి తమ బందుగణంతో పాటు సకుటుంబ సపరివార సమేతంగా ఈ కార్యక్రమానికి తుళ్లూరి దంపతులు ఆహ్వానించబోతున్నారు. ఇప్పటి వరకు ఈ శతాబ్ధం కాలంలో జమలాపురం గ్రామానికి ఇదే పెద్ద పండుగ కాబోతుంది. ఇది జమలాపురం గ్రామ తంతు, గ్రామ బాధ్యతగా మన గ్రామ వెంకటేశ్వరస్వామి కల్యాణాన్ని గ్రామ పండుగగా జన జాతరగా వెంకటేశ్వర సన్నిధిలో మహాజాతరను ఆహ్వానిద్దాం.

## అక్రమ ఇసుక తరలింపుపై పోలీస్ దృష్టి

-జేసిబి, ఐదు ట్రాక్టర్లు సీజ్



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** మండల పరిధి లోని బేతాళ పాడు పెద్ద వాగులో గత కొంత కాలంగా ఇసుకను అక్రమంగా తరలిస్తూ డబ్బు సంపాదనకు అలవాటు పడ్డ కొందరు ఇసుకతో వ్యాపారం చేస్తున్నారు. ఏకంగా జేసిబిలను పెట్టి గుట్టు చప్పుడు కాకుండా అర్ధరాత్రి, తెల్లవారు జామున అనే తేడా లేకుండా ఇసుకను తరలిస్తున్నారు. సామాన్యులకు ఎక్కువ ధరలకు ఇసుకను అమ్ముతూ తరలించే పనిలో ఉన్నారు. ఇటీవల పోలీస్‌లు అక్రమ ఇసుక దారులకు చెక్ పెట్టడంతో అక్రమార్కుల గుండెల్లో గుబులు మొదలయ్యాయి. జూలూరుపాడు సబ్ ఇన్స్పెక్టర్ రవి అక్రమ ఇసుక తరలించే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో గురువారం తెల్లవారుజామున బేతాళపాడు పెద్దవాగులో జేసిబి తో ఇసుక తోడుతూ ట్రాక్టర్లలో ఇసుక నింపుతున్నారనే సమాచారంతో పోలీస్‌లకు అక్కడికి చేరుకొని అక్కడ కొందరిని అదుపులోకి తీసుకొని జేసిబిని, ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించారు. జేసిబి యజమాని రమేష్, రాందాస్, ట్రాక్టర్ యజమానులు అనిత, క్రస్నా భీమ్లా, హుస్సేన్‌లుగా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## చెరువు విస్తీరణంపై సర్వే..

మూడు శాఖల అధికారులతో సర్వే షురూ



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం చెరువు కబ్జా అవుతుందని, చెరువు ఏటేటా ఆక్రమణ కు గురవుతుందని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు భాసిం, ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, బలరాం లు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. చెరువు విస్తీరణం పై ఇరిగేషన్‌రెవిన్యూ శాఖల అధికారులు పొంతన లేకుండా లెక్కలు చూపుతున్నారని, అసలు ప్రస్తుతం చెరువు విస్తీరణం ఎంత ఉందో తెల్చి మా హద్దులు మాకు ఇవ్వాలని కోరారు. స్పందించిన కలెక్టర్ రెవిన్యూ, ఇరిగేషన్, మత్స్య శాఖ అధికారులు సమన్వయంతో సర్వే చేయాలని ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం మూడు శాఖల అధికారులు సర్వే చేపట్టారు. చెరువు లోకి పడవల ద్వారా వెళ్లి చెరువు ను డిజిటల్ సర్వే ను ప్రారంభించారు. కాగా చెరువు విస్తీరణంలో కొంత అకమించి చేపల కుంటలు చేపటారని, వాటి పెవిచారించి స్వాధీనం చేసుకోవాలని పాలకవర్గం కోరటంతో వాటి పై కూడ సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ ఏడీ జీ.శివప్రసాద్ మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వే చేపట్టాం. కుంటలు చెరువు విస్తీరణంలో ఉన్నట్లు తెలితే వారికి నోటీసులు ఇచ్చి స్వాధీనం చేసుకుంటామని పేర్కొన్నారు. చికెన్ వ్యర్ధాలు చెరువులో వదిలినట్లు తెలిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. అదే విధంగా చెరువు విస్తీరణం ను గుర్తించి హద్దులు చేపట్టాలని సోసైటీ అధ్యక్షుడుఖాసిం, ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి లు కోరారు. చెరువు విస్తీరణం లెక్క తెల్సాందేనని అన్నారు. గత 15 ఏళ్ల నుంచి పోరాటం చేస్తున్నామని, ఇప్పటికీ డిజిటల్ సర్వే కు ఆదేశించిన కలెక్టర్ కు పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ నరేష్, సర్వేయర్ మధుమోహన్, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## అందని ద్రాక్షగా రైతు భరోసా..!

-మెసేజ్‌లకే పరిమితం.. బ్యాంకు ఖాతాలలో డబ్బులు నిల్




**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** అన్నపురెడ్డిపల్లి మండలంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతులకు ఇస్తున్నటువంటి రైతు భరోసా అందని ద్రాక్షగా మారింది. వివరాలు ఇలా మండలంలో ఉన్నటువంటి రైతులో ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న పెట్టుబడి సాయంగా తెలంగాణ ప్రభుత్వం ఇచ్చేటువంటి రైతు భరోసా డబ్బులు కొరకు ఎదురుచూపులు చూస్తున్నారు. ఎప్పటి నుంచో ఇస్తాను అంటున్న రైతు భరోసా డబ్బులు సెల్‌ఫోన్‌లో మెసేజ్‌లకే పరిమితమైనవి. మెసేజ్ చూసుకున్న రైతు నేరుగా బ్యాంక్‌కు వెళ్లి అకౌంట్‌లో చెక్ చేసుకుంటే అకౌంట్‌లో ఇంకా డబ్బులు పడలేదని తెలవడంతో నిరాశతో వెనుతిరిగే పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉండగా కొంత మంది రైతులు ఎన్నో సమస్యలకు సమాధానం లేకుండా పోయింది. ఎకరా నుండి అయిదు ఎకరాలకు వేస్తారా లేదా ఒక ఎకరం రెండు ఎకరాలు మూడు ఎకరాలకు వేస్తారా అనే గందరగోళంలో రైతులు ఏం చేయాలో అర్థం కాని స్థితిలో ఉండిపోయారు. వీటి కోసం ఎదురు చూడటం కంటే ఎక్కడో ఒక దగ్గర అప్పులు తెచ్చుకొని వ్యవసాయాన్ని సాగు చేస్తున్నారు. రైతు భరోసాతో భరోసా కల్పిస్తారని ఆశపడిన రైతులకు రానున్న కాలంలో అప్పుల పాలయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. ఏమో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి ఈ లాగా కొనసాగితే ఎప్పటికైనా రైతు భరోసా అందని ద్రాక్షగా మిగిలిపోతుందని ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు సంబంధించిన సమాచారాన్ని పూర్తి స్థాయిలో అందించి వారి ఆందోళనను తీసి వేయాలని రైతులు కోరుకుంటున్నారు.

## కాలుష్య రహిత భారత్ కోసం కీలక ఖనిజాల ఉత్పత్తి అత్యవసరం

జాతీయస్థాయి కీలక ఖనిజాల సదస్సులో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్




**ప్రజాపక్షం/కొత్తగుడం టౌన్ :** బ్యాటరీ వాహనాలు, సోలార్ విద్యుత్తు వినియోగం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో లిథియం, కోబాల్ట్, నికెల్ వంటి కీలకఖనిజాలకు అనూహ్య డిమాండ్ ఏర్పడుతోందని, ఈ విషయంలో భారత్ స్వయంసమృద్ధి సాధించడానికి ప్రభుత్వరంగ సంస్థలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ అన్నారు. శుక్రవారం కీలక ఖనిజాలపై క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2070 నాటికి భారత్ ను కర్బన ఉద్గార రహిత నెట్ జీరో దేశంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇది నెరవేరాలంటే దేశీయ ఖనిజ పరిశ్రమల వారు క్రిటికల్ మినరల్స్ కీలక ఖనిజాల ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కీలక ఖనిజాల పై పరిశోధన, అన్వేషణ, ఉత్పత్తి వంటి విషయాలలో ప్రభుత్వ సంస్థల మధ్య సమన్వయం, సహకారం ఎంతో అవసరం అన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగం, సాంప్రదాయేతర ఇంధన వనరుల రంగం, విద్యుత్ వాహనాలు, రక్షణ రంగాల్లో కీలక ఖనిజాల వినియోగం ఎంతో ఎక్కువగా ఉందని, ప్రస్తుతం ఈ ఖనిజాలను విదేశాల నుంచే ఎక్కువ శాతం దిగుమతి చేసుకుంటున్నామన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వారు 30 రకాల కీలక ఖనిజాల జాబితాని విడుదల చేశారని, వీటిని దేశీయంగా ఉత్పత్తి చేయడం కోసం, తద్వారా స్వయం సమృద్ధి సాధనకు పరిశ్రమలు కృషి చేయాలని పిలుపునిచ్చారని గుర్తుచేశారు. కనుక పెద్ద ఎత్తున పెరుగుతున్న డిమాండ్ కు తగ్గట్టుగా కీలక ఖనిజాలను దేశీయంగా ఉత్పత్తి చేయటం ఎంతో అవసరమని, ఈ సవాలను ఒక అవకాశంగా దేశీయ పరిశ్రమలు తీసుకోవలసి ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ కూడా కీలక ఖనిజ పరిశ్రమ రంగంలోనికి అడుగుపెట్టడానికి సంసిద్ధమయిందని పేర్కొన్నారు. సింగరేణి ఇప్పటికే ఈ విషయంలో ముందడుగు వేసి, జనవరి మొదటి వారంలో ఐఐటి హైదరాబాద్ వారితో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి విడుదలయ్యే ఫ్లై యాష్, క్లే ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ నుండి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను వెలికి తీసే అంశంపై పరిశోధనలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ కేవలం బొగ్గు తవ్వకానికే పరిమితం కాకుండా కీలక ఖనిజాల అన్వేన ఉత్పత్తి రంగాల్లో కూడా అడుగు పెట్టనుందని తెలియజేశారు. సంస్థ తన వ్యాపార విస్తరణ కార్యక్రమంలో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నప్పటికి కీలక ఖనిజాల విషయంలో దేశీయ స్వయంసమృద్ధికి ఇది ఉడతా భక్తిని దోహదపడుతుందని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ బి.ఎస్.మూర్తి, సింగరేణి ఈడీ కోల్ మూమెంట్, జీ.ఎం కోఆర్డినేషన్ ఎస్. డి.ఎం.సుభాని, క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ చైతన్య మోయి గంగూలీ, మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ హామిల్టన్, సింగరేణి జీ.ఎం లు మనోహర్, నారాయణరావు, మిథానీ, న్యూక్లియర్ ఫ్యూయల్ కార్పోరేషన్, వేదంతా తదితర కంపెనీల అధికారులు, ఐ.ఐ.టి సంస్థల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## రేపు గురుకులం ప్రవేశ పరీక్ష



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరులో ఐదో తరగతిలో ప్రవేశం మరియు 6, 7, 8, 9 తరగతులలో మిగిలిన సీట్ల భర్తీకి గాను తెలంగాణ సాంఘీక సంక్షేమ విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న కామన్ ఎంట్రెన్స్ కోసం ఆదివారం ఈ పరీక్ష జరుగుతున్నట్లు ఈ పరీక్షకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులు హాల్ టికెట్స్ తోపాటు ఆధార్ కార్డు తీసుకొని రావాలని కళాశాల ప్రిన్సిపాల్ కనకదుర్గ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పది గంటలకు చేరుకోవాలని కోరారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ఈ పరీక్షలు జరుగుతాయని వారు తెలిపారు.

## అడవుల సంరక్షణపై ప్రత్యేక చర్యలు

### ఫారెస్ట్ డివిజనల్ అధికారి మంజుల



**ప్రజాపక్షం/ఏన్కూరు:** అడవుల సంరక్షణపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఫారెస్ట్ డివిజనల్ అధికారి మంజుల తెలిపారు. ఏన్కూరులో ఏర్పాటు చేసిన వెదురు డిపో వద్ద శుక్రవారం వేలంపాట నిర్వహించారు. వెదురు కర్రలు పాటల ద్వారా పాడేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి రైతులు వచ్చి వెదురు కర్రలు వేలంపాట ఆడుకుంటారని అన్నారు.ఈ సందర్భంగా ఎఫ్‌డివో మాట్లాడుతూ వెదురు కర్రలను నరికేందుకు పక్క రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకొచ్చి వారికి అన్ని సదుపాయాలు కల్పించి కర్రలను నరికించి సైజుల వారీగా వెదురు డిపోకు తరలిస్తామని తెలిపారు. రైతులు పాటలు ద్వారా పాడుకొని వ్యవసాయ పనుల నిమిత్తం వాడుకుంటారని తెలిపారు. అదేవిధంగా పరంజీలు, హోర్డింగ్‌లు, బుట్టలు, తట్టలకు రైతులు వాడుకుంటారని అన్నారు. జంతవులు రక్షణకు ప్రత్యేకంగా నీళ్ల నిల్వలు చేస్తున్నామన్నారు. అడవి జంతువులపై వేటకు వెళ్లే వారిపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అన్నారు. ముఖ్యంగా ఎండాకాలంలో గుట్టలపై నిప్పులు చెలరేగకుండా ప్రత్యేక చొరవ చూపుతున్నామని అన్నారు. ఈ సంవత్సర కాలంలో ఇప్పటివరకు గుట్టల్లో ఎక్కడ మంటలు చెలరేగలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఉమా, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్, బీట్ ఆఫీసర్ సైదులు పాల్గొన్నారు.

## మిర్చి క్వింటాకు రూ.25వేల కల్పించాలి



**ప్రజాపక్షం/కారేపల్లి:** మిర్చి రైతులకు ప్రభుత్వం కింటకు 25వేల రూపాయలు కల్పించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి పోలూరి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం గేటు కారేపల్లి పరిధిలో గల రైతులతో ఆయన మాట్లాడుతూ ఆరు కాలంగా కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, మిర్చి కింటకు 25వేల రూపాయలు అందించాలన్నారు. రైతులు అప్పులు తీసుకొచ్చి పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్య చేసే ప్రయత్నాలు ఎక్కువగా ఉన్నాయని, ప్రభుత్వం దిగివచ్చి తక్షణమే రైతులను ఆదుకోవాలని, కారేపల్లి మండల కేంద్రంలో మిర్చి యార్డ్ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కౌలు రైతులను కూడా ఆదుకోవాలని కారేపల్లి, కామేపల్లి రెండు మండలాలు ఎక్కువగా రైతులు మిర్చి పత్తి మొదలైన పంటల మీద ఆధారపడి ఉంటారన్నారు. కావున ప్రభుత్వం తక్షణమే కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు భూక్య శివనాయక్, మహమ్మద్ యాకుబ్, దంతాల నారాయణ, సుంకర బుజ్జయ్య, తదితరులు ఉన్నారు.

## సమస్యలపై సమీక్ష సమావేశం



**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** మండల కేంద్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్ అధ్యక్షతన కార్యాలయం నందు మండలంలో ఉన్నటువంటి సమస్యలపై మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వివిధ శాఖలలో ఉన్నటువంటి సమస్యలపై అధికారుల దృష్టి పెట్టి సమన్వయంతో పని చేయాలని, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాసంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా అంతర్జాలంలో ఎటువంటి లోటుపాటులు లేకుండా సరి చేసుకొని సమస్యలు రాకుండా పని చేయాలని తగిన సూచనలు సలహాలు అందించారు. త్రాగునీరు పంటలకు సాగు నీరు పీఎం కుసుమ సోలార్ పవర్ ప్లాంట్ విద్యుత్ సమస్యలు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఉపాధి హామీ కార్డులు వివిధ అంశాలపై మండల అధికారులో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో మహాలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి అనూష, విద్యుత్ శాఖ ఏఈ సాయి తరుణ్, ఎంపీవో షబానా, గిర్ధవర్ మధు, ఏఈఓ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## వికెఓసిని ప్రైవేటుపరం చేయవద్దు

**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి ఆద్వర్యంలో కొత్తగూడెం ఏరియా లో మార్చి నెల, 3వ తారీఖు నుండి 10 వరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు చేయాలని ఏఐటియూసి కొత్తగూడెం ఏరియా యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కత్తర్ల రాములు అన్నారు.సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి ఏరియా ఆఫీసు నందు నందు జరిగిన సమావేశం లో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వికెఓసి ప్రైవేటీకరణకు వ్యతిరేఖంగా ఏఐటి యూసి ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా లోని అన్నీ మైన్స,డెపార్ట్ మెంట్ల వద్ద నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపి యాజమాన్యం పై ఒత్తిడి తేవాలని నిర్ణెంచుకున్నట్లు ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున రావు మాట్లాడుతూ, మార్చ్ 3వ తేదీన జి.కె.ఓ.సి ఏరియా స్టోర్స్, 4న పి.వి.కె. మైన్ నందు, 5న ఆర్‌సిహెచ్‌పి నందు, 6న వి.కె.వర్క్ షాప్, 7న ఎస్ అండ్ పి.సి సివిల్ డిపార్ట్మెంట్ల నందు నిరసన తెలిపి 10వ తేదీన సాయంత్రం 5 గంటలకు కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఆఫీసు ముందు అన్నీ మైన్స్, డిపార్ట్మెంట్ల కార్మికులతో నల్ల బ్యాడ్జి లు ధరించి ధర్నా నిర్వహించ ఉన్నట్లు తెలిపారు. యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వి.కె.ఓ.సి. ప్రైవే టీకరణ నిర్ణయాన్ని విరమించనీ ఎడల భవిష్యత్తులో పోరాటాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశం లో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.వీరస్వామి, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ శేషగిరి రావు, సహాయ కార్యదర్శి గట్టయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఎస్.నాగేశ్వరావు, ఎస్.కె. హుమాయూన్, వి.హీరాలాల్, జి.వీరయ్య, కె.రాజేశ్వరావు, కె.రమేశ్, ట్రెజరర్, ఎస్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి నేల కూలిన వృక్షాలు



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** శుక్రవారం కొత్తగూడెం పట్టణంలో భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులతో కూడిన వర్షం రావడం వల్ల రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లు నేల కూలాయి. పట్టణంలోని రహదారులు జరమయమైనాయి. సాయంకాల సమయంలో వర్షం కురవడం వల్ల పాఠశాలల నుండి ఇంటికి వెళ్లే విద్యార్థులు ఆఫీసురు ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఉన్నవారు రోడ్లపై నిలిచిన నీటిలో ఇబ్బందులు పడ్డారు. ఇబ్బందులు పడ్డారు. వాహనాల రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదురైనాయిా. నేల కూలిన చెట్లను మున్సిపాలిటీ సిబ్బంది వెంటనే తొలగించారు.

# ఉదయ్‌కుమార్ ఆశయసాధనకు పునరంకితం కండి



**-19వ వర్థంతి సభలో సిపిఐ నేత బాగం**
**-నివాళులర్పించిన మాజీ మంత్రి అజయ్‌కుమార్, పువ్వాడ నాగేశ్వరరావు, సురేష్ తదితరులు**



**ప్రజాపక్షం/ఖమ్మం :** దివంగత కమ్యూనిస్టు నేత పువ్వాడ ఉదయ్‌కుమార్ ఆశయ సాధనకు పునరంకితం కావాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. తుదిశ్వాస వరకు కమ్యూనిస్టుగా సమాజ మార్పు కోసం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు పువ్వాడ ఉదయ్‌కుమార్ అని ఆయన తెలిపారు. పువ్వాడ ఉదయ్‌కుమార్ 19వ వర్థంతి సందర్భంగా శుక్రవారం మమత ఆసుపత్రిలోని ఉదయ్ ఘాట్‌లో స్మారక స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి వామపక్ష భావాజలంతో ఉదయ్‌కుమార్ పనిచేశారని ఖమ్మం నగరంలో పేదల నివాస స్థలాల కోసం ఆయన సాగించిన పోరాటం అజరామరమన్నారు. నిర్బంధాలకు సైతం వెనకాడకుండా వేలాది మంది నిరుపేదల గూడు కోసం అనేక పోరాటాలకు నేతృత్వం వహించారన్నారు. సజామం పట్ల అవగాహన కలిగి అభ్యుదయ భావజాలంతో పనిచేసిన ఉదయ్‌కుమార్ ధన్యుడన్నారు. సమాజాన్ని పాలక వర్గాలు మతం, కులం పేర విభజన చేయాలని చూస్తున్నాయని ఇటువంటి పరిస్థితులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఏ ఆశయ సాధన కోసం ఉదయ్ కుమార్ తుదిశ్వాస వరకు పనిచేశారో ఆ ఆశయ సాధనతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా సహయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, హవేలీ కార్యదర్శి ఏనుగు గాంధీ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, సిపిఐ నాయకులు పోటు పూర్ణ, సిపిఐ కార్యాలయ కార్యదర్శి కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**ఆటో వర్కర్లకు దుస్తుల పంపిణీ...**

పువ్వాడ ఉదయ్‌కుమార్ 19వ వర్థంతిని పురస్కరించుకుని ఆటో కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, మమత సంస్థల డైరెక్టర్ డాక్టర్ నరేన్ దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ ఉదయ్‌కుమార్ పేదల అభ్యున్నతి కోసం తుదిశ్వాస వరకు పని చేశారని గుర్తు చేశారు. పేదల అభ్యున్నతి కోసం పాలక వర్గాలు కృషి చేయాలని ఆయన సూచించారు. ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**నివాళులర్పించిన మాజీ మంత్రి అజయ్...**

పువ్వాడ ఉదయ్‌కుమార్ 19వ వర్థంతి సందర్భంగా స్థానిక మమత ఆసుపత్రిలోని ఉదయ్ ఘాట్ వద్ద అజయ్‌కుమార్ ఉదయ్‌కుమార్ స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదాశయంతో పనిచేసిన ఉదయ్‌కుమార్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడన్నారు. తుదిశ్వాస వరకు పేదల పక్షాన పోరాటాలు నిర్వహించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మహ్మద్ సలాం, ఏనుగు గాంధీ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు రైతుకు సాగర్ జలాలు అందాలి



**ప్రజాపక్షం/చింతకాని :** చివరి ఆయకట్టు రైతులకు సాగర్ జలాలు అందేలా మండల అధికారులు సమన్వయంతో పనిచేయాలని చింతకాని తహసీల్దార్ కూరపాటి అనంతరాజు పేర్కొన్నారు. శుక్రవారం చింతకాని తహసీల్దార్ కార్యాలయంలో ఇరిగేషన్, విద్యుత్, వ్యవసాయ, పోలీస్ అధికారులతో సాగర్ జలాలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ అనంతరాజు మాట్లాడుతూ సాగర్ జలాలు వారాబంది ఉందని చివరి రైతులుకు ముందుగా విడుదల చేసేలా చూడాలన్నారు. మండల , గ్రామ సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసుకుని రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో రిగేషన్ డిఈ రాంప్రసాద్ , ఏవో మానస, విద్యుత్ సబ్ ఇంజనీర్ సందీప్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, గిర్ధావర్ రఘు పాల్గొన్నారు.

# అనాథ పిల్లలకు భోజనాలు ఏర్పాట్లు



**ప్రజాపక్షం/మణుగూరుః** వాసవి క్లబ్ సాయి గణేష్ ఆధ్వర్యంలో తెరీసా మానసిక వికలాంగుల కేంద్రంలో శుక్రవారం 80 మంది అనాథ పిల్లలకు భోజనాలు ఏర్పాట్లు చేశారు. క్లబ్ అధ్యక్షులు బిజ్జాల విశ్వనాథం వారి మనవరాలు హినయ మొదటి పుట్టినరోజు సందర్భంగా వారి వియ్యంకులు గుడిపాటి మాధవ్ తో కలిసి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. క్లబ్ ప్రెసిడెంట్ బిజ్జాల విశ్వనాధం, సెక్రటరీ దోగుపర్తి నాగేశ్వరావు, కోశాధికారి తెలుకుంట్ల శ్రీనివాస్‌లతో పాటు ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా అంతర్జాతీయ వాసవి క్లబ్ వైస్ ప్రెసిడెంట్, నగర ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు గుమ్మడివెల్లి శ్రీనివాస్, గెస్ట్ ఆఫ్ హానర్‌గా వాసవి క్లబ్ వైస్ గవర్నర్ మాశెట్టి వరప్రసాద్, రీజియన్ సెక్రటరీ బూర్లే పుల్లారావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ గౌరవ అధ్యక్షులు రాయపూడి ఫణి రాజ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గన్నవరపు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ రేవూరి మల్లిఖార్జున, వర్కింగ్ ప్రెసిడెంట్ చలువాది శ్రీనివాస్, గౌరవ సభ్యులు తెలుకుంట్ల పురుషోత్తం, బిజ్జాల శ్రీనివాస్, అన్నవరపు రామకృష్ణ, గాంధీ చౌక్ బిజ్జాల శ్రీనివాస్, తేలుకుంట్ల విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ అడుగుజాడల్లోనే రేవంత్‌రెడ్డి ప్రయాణం

**-ఆరు నెలల నుండి సీఎం కార్యాలయం చుట్టూ తిరిగినా సీఎం కలవకుండా దాటవేత ధోరణి**



**ప్రజాపక్షం/ములకలపల్లి:** గుమ్మడి నరసయ్య వచ్చారంటే ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి, ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, రోశయ్య, కిరణ్ కుమార్‌రెడ్డి లాంటి వారు సమస్య ఉంటేనే నరసన్న వస్తాడని భుజం తడిమి సమస్య పరిష్కరించే దిశ వైపు ఆలోచన చేసిన ముఖ్యమంత్రులను చేశామని, అంటే వారు నీతి, నిజాయితీకి విలువ ఇచ్చిన ముఖ్యమంత్రులు కాబట్టి సమస్యలు పరిష్కరించకపోయినా కలిసి మాట్లాడి కనీసం తెలుసుకునే ప్రయత్నం చేశారని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మ ణ్ అన్నారు. నేడు వచ్చిన తెలంగాణలో నాడు కేసీఆర్, నేడు రేవంత్‌రెడ్డి ఇద్దరు ముఖ్యమంత్రులు ప్రజా స్వామ్యాన్ని కాపాడతామని ప్రజా పరిపాలనంటూ బాధ్యతలు చేపట్టిన వారే, కానీ నాడు కేసీఆర్ గద్దర్ అన్నను కొన్ని గంటల పాటు బయట కూర్చోబెడితే నేడు రేవంత్‌రెడ్డి నరసన్నను నెలల తరబడి కలవని పరిస్థితి ఉందని, ఇదేనా తెలంగాణ ఆశించిందని విమర్శించారు. వీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల కోసం మండుటెండలో నిలబడతారు. అధికారం చేపట్టిన తర్వాత ఏసి రూమ్‌ల్లోకి వెళ్ళగానే నిలువెల్లా అహంకారంతో ఎవరినీ కలవకుండా వారి స్వభావం మారిపోతుందని, ఇలాంటి ధోరణి కలిగిన వారు ఎవరు అధికారాన్ని నిలుపుకోలేక పోయారన్నారు. ఆహాన్ని ప్రదర్శించిన కేసీఆర్ ప్రజల చేత విస్మరించబడి అధికారాన్ని కోల్పోయిన సంగతి రేవంత్‌రెడ్డి మరిస్తే రేపు రేవంత్‌రెడ్డి గతి అదే పరిస్థితి వస్తుందని అన్నారు.

# సమాచార యాప్ స్టిక్కర్ల అందజేత



**ప్రజాపక్షం/అశ్వాపురం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మణుగూరు డిఎస్‌పి రవీందర్‌రెడ్డి సూచనల మేరకు మండలంలోని ఆటోల యజమానుల నుండి అవసరమైన డాక్యుమెంట్ల సమాచారం సేకరించి డిజిటలైజేషన్ చేసిన సమాచార యాప్ స్టిక్కర్లను ఆటో డ్రైవర్ వెనకాల అంటించడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించేందుకు పోలీసు యంత్రాంగం పని చేస్తున్నదని, మండలంలో ఆటోలో ప్రయాణించే వారికి పూర్తి భద్రత, భరోసా కల్పించడమే పోలీసుల లక్ష్యమని అన్నారు. ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తించొద్దని డ్రైవర్లకు సూచించారు. ఆటో ఎక్కగానే ప్రయాణికులు డ్రైవర్ వెనకాల అంటించిన స్టిక్కర్‌ను ఫోటో తీసి పెట్టుకోవాలని సూచించారు. ఏదైనా అనుకోని ఘటన జరిగితే వెంటనే ఆ ఫోటోను పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు. రాత్రి సమయాల్లో ఆటో డ్రైవర్లు అధిక మొత్తం వసూలు చేసిన మార్గమధ్యంలో వదిలేసిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అశ్వాపురం ఎస్ఐ షేక్ సైదా రాహుఫ్, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఎసిబి రైడ్‌పై అధికారులు లోతైన విచారణ చేపట్టాలి




**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మండలంలో ఏవో సాయి శాంతన్‌పై ఎసిబి దాడి జరగడం దురదృష్టకరమని, మండల వ్యవసాయ శాఖ అధికారిక రైతుల పక్షపాతిగా 24గంటల పాటు రైతులకు సేవలు అందిస్తున్న ఏవో సాయి శాంతన్‌పై కొందరు కావాలనే కుట్రపూరితంగా పన్నాగంతోనే ఎసిబి రైడ్ జరిగిందని, మండలంలో మంచి అధికారిని ఎలా అభాసిపాలు చేయడం దురదృష్టకరమైన విషయమని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అనంతనేని సురేష్ అన్నారు. రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ సూచనలు సలహాలు చేయడంలో ఏవో సాయి శాంతన్ ముందుండి చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి రైతుకు అన్ని విషయాలను అర్ధమయ్యేలా తెలియపరిచే అధికారి, ఆయనకు ఇలాంటి పరిస్థితి రావడం చాలా బాధాకరమని అన్నారు. ఈ ఘటనపై ఎసిబి పూర్తిగా న్యాయ విచారణ జరపాలని, లేని యెడల అశ్వాపురం మండలంలో ఉన్న రైతులందరినీ వేదికగా ఏర్పరచుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# పెద్దల సమక్షంలో ప్రేమ జంటకు పెళ్లి



**ప్రజాపక్షం/కామేపల్లి:** మండల పరిధిలోని నెమలిపురి గ్రామానికి చెందిన ప్రేమ జంటకు పెద్దల సమక్షంలో గురువారం రాత్రి ప్రేమ వివాహం చేశారు. నెమలిపురి గ్రామానికి చెందిన బింధు బుధవారం అదృశ్యం కావడతో తన తండ్రి రవి కామేపల్లి పోలీస్ స్టేషన్ నందు గురువారం ఫిర్యాదు ఇవ్వడంతో కేసు నమోదు చేశామని పోలీసులు పేర్కొన్నారు. అనంతరం విచారణ నిర్వహించగా బిందు అదే గ్రామానికి చెందిన అవినాష్ ఇద్దరు గత సంవత్సరన్నర నుండి ప్రేమించుకుంటున్నామని ఎస్ఐకు తెలిపారు. ఎస్ఐ సాయి కుమార్ ప్రేమ జంటకు, ఇరు కుటుంబాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రేమ వివాహంకు యువతి తల్లిదండ్రులు అంగీకరించకపోవడంతో ఇద్దరు మేజర్ కావడంతో ప్రేమ వివాహం చేసుకుంటామని చెప్పారు. దీంతో గ్రామ పెద్దల సమక్షంలో కొమ్మినేపల్లి శివాలయంలో సంప్రదాయ పద్ధతిలో వివాహం చేశారు. దీంతో పాటు ఉట్కూర్ గ్రామానికి చెందిన యువకుడు ఇల్లందుకు చెందిన యువతితో పరిచయం ఏర్పడి ఆ పరిచయం కాస్త ప్రేమగా మారింది. ప్రేమ పెళ్లికి యువతి తల్లిదండ్రులు అంగీకరించకపోవడంతో పెద్ద సమక్షంలో జాస్తిపల్లి సత్తెమ్మ దేవాలయంలో ప్రేమ వివాహం చేసుకున్నారు.

# వారబంధీ ద్వారా నీటి సరఫరాను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** రైతులు వారబంధీ విధానం నీటి సరఫరా ను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి తహశీల్దార్ జె.మానిక్రావ్ సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం రైతులకు అవగాహన సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సాగు నీటికి ప్రభుత్వం వారబంధీ విధానం ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం నీటి సరఫరా జరుగుతుందని సూచించారు. రైతులు ఎవరూ ఆందోళన చెందనవసరం లేదని అన్నారు. వచ్చే నీటిని క్రమ పద్ధతిలో వినియోగించుకోవాలని అన్నారు. నీటి సరఫరాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారి యం.రాధ. ట్రాన్కో ఏఈ కె.రామారావు, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**-సమావేశంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జిల్లాలో ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్ ఎంఎల్‌సి స్థానాల ఎన్నికలపై జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లు పాల్గొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావాళి, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్స్‌లు, బ్యాలెట్ పత్రాల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ల జారీ, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు, వెబ్ కాస్టింగ్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద ఏర్పాటు, పోలీస్ బందోబస్తు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదీర్ఘంగా చర్చించి జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మంజిల్లాలో టీచర్ ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్‌కు 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సిబ్బందిని నియమించి అవసరమైన శిక్షణను అందించామన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను నేరుగా నల్లగొండకు తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్స్‌లు, బ్యాలెట్ పత్రాలు అందుబాటులో ఉన్నాయని పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టామన్నారు. సిపి సునీల్ దత్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల బందోబస్తుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.ఈ సమావేశంలో డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి రియల్ ఎస్టేట్‌కు జీవం పోశారు..

**విలేకరుల సమావేశంలో ఖమ్మం బిల్డర్స్, రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి/ఖమ్మం రూరల్ :** గత బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో కుదేలైన రియల్ ఎస్టేట్ కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జీవం పోశారని, ఖమ్మం బిల్డర్స్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలంలోని ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల టిసివి రెడ్డి ఫంక్షన్ హాల్లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. తొలుత అక్కడ ఏర్పాటుచేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం సమావేశంలో మాట్లాడారు... 8 సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ కుదేలు కావడంతో వ్యాపారులు ఆర్థిక ఇబ్బందులతో అల్లాడిపోయారన్నారు. కోట్ల రూపాయల డబ్బులు పెట్టి కొనుగోలు చేసి నిబంధనల మేరకు వెంచర్ ఏర్పాటు చేసినప్పటికీ, తమ ప్లాట్లను తాము అమ్ముకోలేక తీవ్ర ఇక్కట్లు పడ్డామన్నారు. 2020 ఆగస్టులో రిజిస్ట్రేషన్ చేయొద్దని గత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. దీనిపై వ్యాపారులు ఆందోళన చేయగా మంత్రి కేటీఆర్ ఎల్ఆర్ఎస్ కట్టుకుంటే చేస్తామని చెప్పడంతో 1200 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. అయినప్పటికీ పరిష్కారం దొరకకపోవడంతో హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకుంటే వారు సుప్రీం కోర్టుకు వెళ్లి స్టేట్ తెచ్చి అడ్డంకులు సృష్టించారన్నారు. ఈ అడ్డంకులతో బిల్డర్ రంగం కూడా



దెబ్బతిని కూలీలకు పని దొరక్కుండా పోయిం దన్నారు. రియల్ ఎస్టేట్ అంటే ఉపాధి లేని వారికి ఉపాధి కల్పించడంతోపాటు ఓ సొంతింటి కల నెరవేర్చుకోవాలనే వారి సొదంగా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 60 లక్షల మంది ఎదురు చూపులకు మంత్రి పొంగులేటి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని, ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రియల్ ఎస్టేట్ అంటే వ్యాపారం మాత్రమే కాదు, ఎందరికో ఉపాధి నిచ్చే వృత్తి అని తలిచి స్వయంగా మా సమస్యలను విని పరిష్కారం చేపించి చీకట్లో ఉన్న మాకు మంత్రి వెలుగులు నింపారన్నారు. మంత్రి చూపిన ఈ చొరవతో హైదరాబాద్ తర్వాత రియల్ ఎస్టేట్లో ఖమ్మం ని అగ్రగామిగా నిలబెడతామన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్డర్ అసోసియేషన్ అధ్యక్షులు తుంపల కృష్ణమోహన్ గౌరవ సలహాదారులు గరికపాటి ఆంజనేయ ప్రసాద్ క్రెడై అధ్యక్షులు బండి జై కిషోర్ ఖలీల్, ఖాదర్, మన్నేటి నాగేశ్వరరావు, షాబాదు మాధవరెడ్డి, ఉప్పుగుండ్ల నవీన్, కారం శ్రీను, లక్ష్మణ్ నాయక్ ఎస్.కె కాసిం, పలువురు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

# స్థానికులకు ఇసుక తోలుకునే అవకాశం కల్పించండి : సిపిఐ




**ప్రజాపక్షం/చర్ల :** గోదావరి పరివాహక ప్రాంతంలోని ఇసుక రిచ్‌ల నుంచి స్థానిక అవసరాలకు ఇసుక తోలుకునే అవకాశం కల్పించాలని సిపిఐ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గతంలో సైతం స్థానిక అవసరాలకు అనుగుణంగా ఇసుక రిచ్‌లలో స్థానికులకు అవకాశం కల్పించారని ఆయన గుర్తు చేశారు. శుక్రవారం చర్ల మండల సిపిఐ కార్యకర్తల సమావేశం అడ్డగర్ల తాతాజీ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇసుక కొరత కారణంగా భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. భవన నిర్మాణ రంగంపై తాపీమేస్త్రీలు, రాడ్‌బెండింగ్, పెయింటింగ్, ఎలక్ట్రిషియన్, ప్లంబింగ్ మొదలైన విభాగాల్లో పని చేసే కార్మికులు ఆధారపడి ఉన్నారని ఇసుక కొరత కారణంగా భవన నిర్మాణాలు ఆగిపోతే వీరి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడతాయన్నారు. చర్ల ప్రాంతంలో మిర్చి కల్లాల్లో ఇసుకను వాడతారని మిర్చి రైతులకు కల్లాలకు తోలుకునేందుకు స్థానిక రిచ్‌ల నుంచి అనుమతి ఇవ్వాలని కల్లూరి కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి నూపా పోతయ్య, నాయకులు పాల్వంచ రామారావు, నూపా తిరుపతి రావు, భద్రం, ఆదిలక్ష్మి, రాజారావు, నాగరాజు, తోట శ్రీనివాస్, తాటి శ్రీనివాస్, తెల్లం రామ్మూర్తి, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# కష్ట జీవుల ముద్దుబిడ్డ ఉదయ్‌కుమార్

**- ఆయన ఆశయసాధనకు కృషి చేద్దాం**

**ప్రజాపక్షం / భద్రాచలం :** కష్ట జీవుల ముద్దు బిడ్డ, పేదల పెన్నిధి, నిస్వార్థ కమ్యూనిస్టు నేత పువ్వాడ ఉదయ్‌కుమార్ అని సీపీఐ పట్టణ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో మా రెడ్డి శివాజీ అధ్యక్షతన పువ్వాడ పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఏపూరి మాట్లాడుతూ..కష్ట జీవులకు అండగా ఉంటూ, పేదల గుడిసెల్లో ఒకటిగా మెలుగుతూ శ్రమజీవుల తోబుట్టువుగా పువ్వాడ ఉదయ్‌కుమార్ పేరు తెచ్చుకున్నారని అన్నారు. అనుక్షణం పేదలకు మేలు చేసేందుకు పరితపిస్తూ వారి పక్షాన అనేక పోరాటాలు చేశారని చెప్పారు. ఉదయ్ భౌతికంగా లేకున్నప్పటికీ పేదల గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోయారని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ ఓ పోరాట యోధున్ని కోల్పోవడం బాధాకరమైనప్పటికీ ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి




చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంభం మెట్టు శ్రీనివాస్, రామరాజు, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**ప్రజాపక్షం/ములకలపల్లి:** పూసుగూడెం ఉమ్మడి గ్రామ పంచాయితీ పరిధిలో ఒడ్డురామవరం గ్రామ యూత్ ఆధ్వర్యంలో శ్రీ భూక్యా ధర్మ, బానోత్ ప్రసాద్ సహకారంతో ధర్మాన క్రికెట్ టోర్నమెంట్‌ను ఒడ్డురామవరం గ్రామంలో నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 10టీంలు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌కు ముఖ్యఅతిథిగా భూక్య ధర్మ పాల్గొని డ్రా



తీసి రిబ్బన్ కట్ చేసి ఇరు టీం సభ్యులకు అల్ ది బెస్ట్ చెప్పి టోర్నమెంట్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు బోడ అవినాష్, లావుడ్యా సురేష్, గుగులోత్ రమేష్, గుగులోత్ ప్రవీణ్, నాయకులు సునావత్ రమేష్, బొర్రా సుధాకర్, కోర్స దుర్గారావు, సునావత్ వీరన్న, బోడ నాగరాజునాయక్, దారావత్ వెంకన్న, దారావత్ మహేష్, గుగులోత్ సురేష్, గుగులోత్ యక్కన, భూక్యా జగదీశ్, భూక్య రమేష్, భూక్యా సంపత్, బోడ అశోక్, గుగులోత్ ప్రవీణ్ పాల్గొన్నారు.

# విద్యార్థి మృతికి కారణమైన శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/కారేపల్లి:** విద్యార్థి మృతికి కారణమైన శ్రీ చైతన్య విద్యసంస్థలపై చర్యలు తీసుకోవాలని ప్రగతి శీల యువజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా నాయకులు భూక్యా శివనాయక్ అన్నారు. విద్య నేటి తరానికి స్ఫూర్తి అని విద్య ద్వారా జ్ఞానం కలుగుతుందన్నారు. ఉన్నత ఉద్యోగం కల్పిస్తుందని విద్య ద్వారా పేరు ప్రతిష్టలు ప్రఖ్యాతి సంపాదించుకోవచ్చు అనే ఉద్దేశంతో ఉన్నత చదువులకై శ్రీ చైతన్య కార్పొరేట్ సంస్థలలో అడ్మిషన్ పొందుతున్న విద్యార్థులు నేడు బలిదానాలతో బయటికి



వస్తున్నటువంటి పరిస్థితి నేటి సమాజంలో ఉందని అన్నారు. ఇంట్లో చెప్పలేక విద్యాసంస్థలకు చెప్పలేక మానసికంగా శారీరకంగా గురవుతూ ఒత్తిళ్లకు లోనై ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఇంటికి ఒక ఉద్యోగం, రూ 10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బ్యాంకు ఉద్యోగుల ఆందోళన

**ప్రజాపక్షం/ఖమ్మం :** యుఎఫ్‌బియు పిలుపు మేరకు అన్ని జాతీయ బ్యాంకుల సిబ్బంది శుక్రవారం ఆందోళన నిర్వహించారు. వైరా రోడ్డులోని భారతీయ స్టేట్ బ్యాంక్ శాఖ ఎదుట ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. వారానికి ఐదు రోజులు మాత్రమే పని దినాలు ఉండాలని వారు డిమాండ్ చేశారు. బ్యాంకుల్లో




సిబ్బంది నియమాకాలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నినాదాలు చేశారు. బ్యాంకింగ్ రంగంలో అనేక ప్రజా వ్యతిరేక విధానాలను తీసుకు వస్తున్నారని దీనిని తక్షణం ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి షేక్ ఇబ్రహీం, రీజినల్ కార్యదర్శి ఆర్. శివకుమార్, బ్యాంక్ ఉద్యోగుల సంఘం నేతలు శ్రీనివాస్ నందన్, చిన్నప్పరెడ్డి, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎల్లయ్య ఆత్మహత్యకు ప్రభుత్వ వైఫల్యమే కారణం : లింగాల




**ప్రజాపక్షం/చింతకాని :** కౌలురైతు నెర్సుల ఎల్లయ్య ఆత్మహత్యకు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే కారణమని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు పేర్కొన్నారు. చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో రెండురోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న కౌలురైతు నెర్సుల వెంకన్న కుటుంబాన్ని శుక్రవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జున్ సాగర్ జలాల నుండి తెలంగాణకు రావాల్సిన వాటాను తెచ్చుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ముగ్గురు మంత్రులున్న జిల్లాలో రైతు ఆత్మహత్యలు నిత్యకృత్యమయ్యాయన్నారు.చనిపోయిన రైతు కుటుంబానికి రూ.20లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని , నివాస గృహం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి ఎండి పోయిన పంటను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బారాస మండలాధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, మాజీ వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు, మండలపార్టీ ప్రధానకార్యదర్శి బొడ్డు వెంకటరామారావు, జిల్లా నాయకులు మంకెన రమేష్, నాయకులు గడ్డం శ్రీను, నన్నక నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.


# ఆ వెంచర్‌లో అంతా మాయ





**-మున్సిపాలిటీలో పంచాయతీ పేరుతో అనుమతులు**
**-ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి**
**-విచారణ జరిపితే అనేక విషయాలు వెలుగులోకి..**





**ప్రజాపక్షం/ఖమ్మం :** రియల్ వ్యాపారులు వెంచర్లు వేసి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారు. వైరాలో ఒక రియల్ ఎస్టేట్ వెంచర్ అనుమతులు మొత్తం డొల్ల అని మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత వెంచర్ వేసి పంచాయతీ పేరుతో అనుమతులు తీసుకున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. డిటిసిపి లే అవుట్ ప్రకారం అనుమతులు తీసుకోవాల్సి ఉండగా గ్రామ పంచాయతీ సోమవరం ఈవోగా పనిచేసిన ఉద్యోగి ద్వారా అనుమతులు తీసుకుని వెంచర్ ఏర్పాటు చేశారని తెలుస్తుంది. 2018 ఆగస్టు రెండున వైరా మున్సిపాలిటీ ఏర్పాటు చేశారు. అప్పటి వరకు సోమవరం గ్రామ పంచాయతీగా ఉండి మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత బ్రాహ్మణపల్లి సమీపంలోని వ్యవసాయ భూమిలో రియల్ ఎస్టేట్ వెంచర్ ఏర్పాటు చేశారు. వైరా మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాతే రియల్ ఎస్టేట్ వెంచర్‌ను ఏర్పాటు చేసినప్పటికీ మున్సిపాలిటీ అనుమతులు తీసుకుంటే అదనపు ఖర్చు అవుతుందని భావించిన సదరు రియల్ వ్యాపారి రియల్ వెంచర్ ఏర్పాటుకు ముందే సోమవరం గ్రామ పంచాయతీ వద్ద అనుమతులు తీసుకున్నట్లు రికార్డులు సృష్టించారు. మున్సిపాలిటీ ఏర్పాటుకు మూడు నెలల ముందు పంచాయతీ అనుమతులు తీసుకున్నట్లు చూపించి వ్యాపారాలు నిర్వహించారు. స్థానిక ఎనిమిదవ వార్డులో ఉన్న ఈ వెంచర్‌కు సంబంధించి ఇప్పటికి మున్సిపాలిటీ వద్ద ఎటువంటి రికార్డులు లేవు. అనుమతులు ఇచ్చిన ప్రభుత్వపరంగా అనుమతులు పొంది ఉంటే రికార్డులు ఏమయ్యాయన్న ప్రశ్నకు సమాధానం లేదు. వెంచర్ అనుమతుల రికార్డు మాయం చేయడం వెనక పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. జిల్లా అధికారులు ఈ వెంచర్‌కు సంబంధించి పూర్తి స్థాయిలో విచారణ జరిపితే అనేక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అనుమతులు ఇచ్చింది ఎవరు, ఎలా ఇచ్చారు, వెంచర్ ఏర్పాటు కాకముందే ఇచ్చిన అనుమతులకు సంబంధించి పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఇందులో స్థలాలు కొనుగోలు చేసిన వారు కోరుతున్నారు.

# ఆత్మ స్థైర్యంతో ఉండండి

**విద్యార్థులకు అదనపు కలెక్టర్ సూచన**



**ప్రజాపక్షం/పెనుబల్లి:** మండల పరిధిలోని కస్తూరిబా పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ శుక్రవారం పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలను జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించి, తనిఖీ చేయాలని ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పాఠశాలలను జిల్లా అధికారులు పరిశీలిస్తున్నారు. అందులో భాగంగా ఆమె శుక్రవారం ఈ పాఠశాలను సందర్శించి మార్చి, ఏప్రిల్ నెలలో జరగనున్న పదవ తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని, మనో బలాన్ని నింపుకుని ఆత్మ స్థైర్యంతో పరీక్షలు హాజరు కావాలని ఆమె విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. పరీక్షల సమయంలో భయం, ఆందోళన అవసరం లేదని సూచించారు. అదే విధంగా విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయులకు సైతం పిల్లల మనస్తత్వాలను గుర్తించి వారి మనసులో ఉన్న భయాందోళలను తొలగించి, పాఠాలు బోధించాలని, పరీక్షలకు మానసికంగా సిద్ధం చేయాలని ఆమె తెలిపారు. విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు సైతం తమ పిల్లలు చదువుకునే విధానాన్ని గమనిస్తూ ఉండాలని, భయపడకుండా పరీక్షలకు హాజరయ్యేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అన్నపూర్ణ, ఎంపిఓ ఉపేంద్రయ్య, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, వ్యవసాయ అధికారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్వోత్తమ రెడ్డిని గెలిపించండి



**ప్రజాపక్షం/వైరా:** ఈ నెల27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న భారతీయ జనతా పార్టీ అభ్యర్థి నల్గొండ, ఖమ్మం , వరంగల్ ఉమ్మడి జిల్లాల అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డిని గెలిపించాలని తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల ఇంచార్జి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు. వైరాలో పొంగులేటి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న కాలంలో దేశం మొత్తం బిజెపియే అని అన్నారు. రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఏ మొహం పెట్టుకొని ప్రజల వద్దకు వెళతారని, గత ప్రభుత్వం బాటలోనే ఈ ప్రభుత్వం కూడా నడుస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు పులి పురుషోత్తంరెడ్డి ఒకట నెంబర్‌పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, వైరా పట్టణ అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ, ఇవివి.రమేష్, వాకదాని పుల్లారావు యాదవ్, సన్నె ఉదయ్‌ప్రతాప్, కొప్పూరి నాగేశ్వరరావు, మున్నా రవికుమార్, నంబూరి రామలింగేశ్వరరావు, గుత్తా వెంకటేశ్వరరావు, వేల్పుల సుధాకర్, నరుకుల్లా వెంకటేశ్వరరావు, దుద్దుకూరి కార్తి, ఏపూరి శ్రీనివాస్, దోసపాటి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలను వినియోగించుకోండి



**ప్రజాపక్షం/వైరా:** వైరాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదో తరగతి పాస్ అయ్యే విద్యార్థిని, విద్యార్థులు ఉపయోగించుకోవాలని, స్థానిక వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నవీనజ్యోతి కోరారు. కళాశాలలోని నిర్వహించిన వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రచార గోడపత్రికను ఆవిష్కరిస్తూ మండలంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో చదివే విద్యార్థిని, విద్యార్థులకు పదో తరగతి హాల్‌టికెట్‌ను భద్రపరిచే ఒక కవర్‌ను ఉచితంగా అందజేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని, అదేవిధంగా కళాశాల పరిధిలోని అన్ని హైస్కూల్‌లో కూడా తమ కళాశాల తరపు నుంచి అధ్యాపకులు వెళ్లి కళాశాలలో కోర్సులు వివరాలు తెలియజేశారని తెలిపారు. తమ కళాశాలలో ఎంపిసి, బైపిసి, సిఈసి, హెచ్‌ఈసి(ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం), వృత్తి విద్య కోర్సుల్లో ఏఈటి, ఎంఈ కోర్సులు ఉన్నాయని తెలుపుతూ తమ కళాశాలలో అంకితభావం గల టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ఉన్నారని, పదోతరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులు అత్యుత్తమ గ్రేడ్‌తో ఉత్తీర్ణత కావాలని తమ కళాశాల నుంచి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

# కోడిపందాల స్థావరాలపై పోలీసులు దాడి

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండలం పేరువంచ శివారు గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పక్కన గల ఖాళీ స్థలంలో శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో సమాచారం మేరకు పేకాట స్థావరాలపై ఎస్సై హరిత ఆధ్వర్యంలో దాడి నిర్వహించి, ఎనిమిది మోటార్ సైకిళ్ళు, రెండు కోడిపుంజులు, కోడి కత్తులు, మూడు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకోగా రూ. 1400 రూపాయలు ఇద్దరు వ్యక్తులను ఆధీనంలో తీసుకోవడం జరిగిందని, మరి కొంతమంది పరారీలో ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ విషయమై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

# మున్సిపాలిటీ పన్నులు చెల్లించండి



**ప్రజాపక్షం/వైరా:** మున్సిపాలిటీలో పన్నులను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ప్రజలను వైరా మున్సిపాల్ కమిషనర్ చింతా వేణు కోరారు. శుక్రవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని మదిర రోడ్డులో డోర్ టు డోర్ పన్ను వసూలు కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ చింతా వేణు పలు షాపుల నిర్వాహకులతో మాట్లాడి మున్సిపాలిటీ పన్నులు కట్టించారు. ఈ సందర్భంగా కమిషనర్ చింతా వేణు మాట్లాడుతూ ప్రజలందరూ మున్సిపాలిటీకి చెల్లించాల్సిన పన్నులను సకాలంలో చెల్లించి మీ అందరూ చేయూతతో మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అందరూ కలిస్తేనే అభివృద్ధిలో ముందుకు పోతామని అన్నారు. ఇప్పటికే పలు వార్డుల్లో మున్సిపాల్ సిబ్బంది పన్నులు వసూళ్లకు కార్యక్రమాన్ని ప్రారంభించారని, ఇంటింటికి పన్నుల కార్యక్రమంలో భాగంగా వచ్చిన మున్సిపాల్ అధికారులకు పన్నులు చెల్లించి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైరాలో క్షుద్ర పూజలు కలకలం



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ ఇందిరమ్మ కాలనీ సమీపంలో పంట చేనులో క్షుద్ర పూజలు కలకలం రేపింది. దీంతో స్థానిక రైతులు భయభ్రాంతులకు గురయ్యారు. అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు పంట చేనులో పూజలు నిర్వహించి భూమిలో పాతిపెట్టారని దీంతో భయభ్రాంతులకు గురయ్యామని రైతులు తెలిపారు. ఇందిరమ్మ కాలనీ ప్రక్కన ఉన్న ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని అన్నారు. సంఘటనపై విచారణ చేపట్టాలని స్థానిక రైతులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి భూమిలో పాతిపెట్టిన క్షుద్ర పూజలకు వాడిన వస్తువులను తీసివేశారు.

# కాటేపల్లి సరస్వతికి నివాళి



**ప్రజాపక్షం/వైరా:** వైరాలో కాటేపల్లి రామ కృష్ణ భార్య కాటేపల్లి సరస్వతి ఇటీవల మరణించారు. శుక్రవారం జరిగిన సరస్వతి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కాపా మురళీకృష్ణ సరస్వతి చిత్రపటానికి నివాళులు అర్పించి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతి చెందిన సరస్వతి నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి అందించిన సర్టిఫికెట్‌ను లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు అందజేశారు. నివాళులు అర్పించిన వారిలో జీవస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, లగడపాటి ప్రభాకర్‌రావు,గజ్జల కృష్ణమూర్తి,కాటేపల్లి నవీన్,కాటేపల్లి కిరణ్, కాటేపల్లి విజయ్ పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణం తనిఖీ



**ప్రజాపక్షం/పెనుబల్లి:** స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ శుక్రవారం పెనుబల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేసి యూరియా స్టాక్ పరిశీలించారు. ఈ పాస్ యంత్రాల ద్వారా పారదర్శకంగా యూరియా విక్రయం జరగాలని అన్నారు. ప్రతి మండలంలో యూరియా స్టాక్ ను రైతులకు అందుబాటులో పెట్టామని, ఎక్కడా కొరత లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎర్ర బంజర గ్రామంలో పర్యటించిన అదనపు కలెక్టర్ రైతులతో ముచ్చటించారు. రైతులు సాగు చేస్తున్న పంట వివరాలు, వస్తున్న దిగుబడి, మద్దతు ధర, సన్న వడ్లకు బోనస్ వివరాలు అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఆయిల్ పామ్, ఇతర హార్టికల్చర్ పంటలతో రైతులకు వచ్చే అదనపు లాభాలను రైతులకు వివరించారు. అనంతరం పెనుబల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించి ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కోసం అందిస్తున్న సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణను పరిశీలించారు. సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకోవడంలో గల లాభాలను అదనపు కలెక్టర్ బాలికలకు వివరించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నారు.